# తాగునీటి వృథా..అరికట్టరాదా?



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 29 డిసెంబర్ , 2025 | పేజీలు :08

# నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కరీంనగర్:**నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కమిషనరేట్ వ్యాప్తంగా 44 ప్రాంతాల్లో (మున్సిపల్ పరిధిలో 33 చోట్ల) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేస్తాం. ప్రతి పాయింట్ వద్ద 810 మంది సిబ్బంది బ్రెత్ అనలైజర్లు, బాడీ వార్న్ కెమెరాలతో విధుల్లో ఉంటారు. డిసెంబర్ 31 రాత్రి కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండి) కట్ట, తీగల వంతెన (కేబుల్ బ్రిడ్జ్) పైకి వెళ్లడం, అక్కడ వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధించడమైనది. ఈ ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతుంది. వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉంది. ధ్వని కాలుష్యానికి సంబంధించి ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం. బాధితులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించవచ్చు. బహిరంగ ప్రదేశాల్లో టపాసులు పేల్చడం నిషిద్ధం. ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీసీ ప్రకారం కేసులు నమోదు చేస్తాం. నగర శివార్లలోని గెస్ట్ హౌస్‌లు, ఫాంహౌస్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాం. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించేందుకు నార్కో టీమ్స్, శిక్షణ పొందిన జాగిలాలు (Sniffer Dogs), డ్రగ్ డిటెక్ట్ కిట్లను ఉపయోగిస్తాం. పట్టుబడిన వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం. వేడుకల సమయంలో మహిళలను వేధించే ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి. ముఖ్య ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేస్తున్నాం. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయకండి. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి అని సీపీ గౌస్ ఆలం కోరారు.

# గాంధీ పేరును తొలగించడం ముమ్మాటికీ దుర్మార్గపు చర్య

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం ముమ్మాటికి దుర్మార్గపు చర్య అని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహాత్మా గాంధీ పేరును జాతీయ ఉపాధి హామీ పథకం నుండి తీసివేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మోదీ అమిత్ షా ద్వయం జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి మహాత్మాగాంధీ పేరు తోలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుండి తొలగించలేరన్నారు. మహాత్మా గాంధీ లేకుంటే దేశానికి స్వతంత్రం ఎక్కడిది అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను నీరుగార్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు. మంద బలం,అధికార బలం ఉందని గాంధీ పేరును తీసివేస్తున్నారన్నారు. బిజెపిపది సంవత్సరాల పరిపాలనలో పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకమైనా తెచ్చారా అని ప్రశ్నించారు. బిజెపివెంటనే ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయం, చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, సూర్య దేవరాజు, ఆకునూరి బాలరాజు, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో గుర్తు తెలియని మగ శిశువు మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని యంచ గ్రామం వద్ద గోదావరి నదిలో ఆదివారం ఉదయం గుర్తు తెలియని మగ శిశువు మృతదేహం లభ్యమైంది. యంచ గ్రామానికి చెందిన కృష్ణ అనే మత్స్యకారుడు తన దైనందిన వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం చేపలు పట్టడానికి గోదావరి నదిలోకి వెళ్లారు. నది మధ్యలో చేపల వేట సాగిస్తుండగా, నీటిపై ఒక శిశువు మృతదేహం తేలుతూ కనిపించింది. గమనించిన కృష్ణ, వెంటనే ఆ మృతదేహాన్ని నది ఒడ్డుకు తీసుకవచ్చారు. మృతదేహం సుమారు పది నుంచి 12నెలల వయస్సు గల మగ శిశువుగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు నవీపేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



వివరాలు మెయిన్‌లో...

# ఎన్నికలు ఏవైనా ఎగిరేది కాంగ్రెస్ జెండానే



నిన్నటి పంచాయతీ ఎన్నికలు మొదలుకుని రాబోవు ప్రాదేశిక ,మున్సిపల్, కార్పొరేషన్ ఏ ఎన్నికలైనా గెలిచేది ముమ్మాటికీ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులేనని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,వికలాంగులు,వయోవృద్ధుల సం క్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని 149 గ్రామ పంచాయితీ లలో 108 మంది కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు గెలవగా ఆయా గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులను ఆదివారం పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో మంత్రి అడ్లూరి ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ..

వివరాలు మెయిన్‌లో...

# నిజామాబాద్ ఎంపి సమక్షంలో భారీగా చేరికలు

### బిజెపిలో చేరిన రెంజల్ మండల ప్రజాప్రతినిధులు




**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం నిజామాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో రెంజల్ మండలానికి చెందిన పలువురు కీలక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ సంఖ్యలో బిజెపిలో చేరారు. రెంజల్ మండల అధ్యక్షులు, నీలా గ్రామ సర్పంచి క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నిజామాబాద్ ఎంపీ సమక్షంలో వీరంతా కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ స్వయంగా కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారిలో పలువురు కీలక నేతలు ఉన్నారు. ఇందులో నీలా గ్రామ ఉప సర్పంచి, ధూపల్లి గ్రామ సర్పంచి వివిధ గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, నీల గ్రామానికి చెందిన ఏడుగురు వార్డు సభ్యులు, నీలా అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు బిజెపిలో చేరడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండలానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిని కలిసిన ఎడపల్లి నూతన సర్పంచ్




**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌ను ఎడపల్లి గ్రామ నూతన సర్పంచి కందగట్ల రాంచందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రాంచందర్, ఆయన అనుచరులతో ఆదివారం ఎంపీ నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్‌ను సర్పంచి రాంచందర్, వారి అనుచరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందవేసి తమ కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచికు ఎంపీ అరవింద్ శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎడపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపి హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎంపి సహకారంతో ఎడపల్లిని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని సర్పంచి కందగట్ల రాంచందర్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచితో పాటు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి అల్లోల



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తనలోని మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.ఆదివారం ఉదయం నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తక్షణమే స్పందించి,ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.నిర్మల్ నుంచి బైంసాకు ప్రయాణిస్తున్న సమయంలో మంచిర్యాల్ చౌరస్తా శివాజీ చౌక్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఒక ఆటో రోడ్డుపై బోల్తా పడింది.ఈ ఘటన సమయంలో అక్కడే వెళ్తున్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఎలాంటి ఆలస్యం చేయకుండా తన వాహనాన్ని ఆపి,కారు దిగి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు.బోల్తా పడిన ఆటోలో చిక్కుకున్న ప్రయాణికులను స్వయంగా చొరవ తీసుకుని చాకచక్యంగా బయటకు తీశారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని జవహర్ నవోదయా విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ విద్యాలయం స్థాపించి 33 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో 33 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై ఒక్కో సంవత్సరంకు ఒక్కో పూర్వ విద్యార్థులు బ్యాచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఆదివారం 7వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ సీతారాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుండే కాకుండా దేశ విదేశాలలో ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఏఐఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా స్థిరపడిన వారు తమ కుటుంబీకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.2026 నుండి 28 వరకు గల నూతన పూర్వ విద్యార్థుల బ్యాచ్ సంఘం అధ్యక్షుడిగా రూప్‌కుమార్‌రెడ్డిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గత పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి జ్ఞాపకార్థం 2 ని.ల పాటు మౌనం పాటించారు. పలు రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

# పిట్లం సర్పంచుకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం గ్రామపంచాయతీ సర్పంచు కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచు అవేజ్‌బేగ్‌లు ఆదివారం ఘన సన్మానం పొందారు. మండలకేంద్రంలో ఆర్యసమాజ్ కమిటీ తరపున కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ వారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి తమ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ కమిటీ సభ్యులు రామస్వామి, రాంరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, శ్రీనివాస్, ననపుల మధు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా కొండగట్టు పుణ్యక్షేత్రం లో భక్తుల సౌకర్యార్థం టిటిడి ద్వారా వసతి గృహ నిర్మాణానికి చొరవ చూపిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆదివారం సాయంత్రం జనసేన నాయకులు క్షీరాభిషేకం జరిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఒద్దెలి కరుణాకర్,సంగనబట్ల వినయ్ లు మాట్లాడుతూ..తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రాభివృద్ధికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.35 కోట్ల 19 లక్షల టిటిడి నిధులతో 96 వసతి గదులు నిర్మాణానికి పూనుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం జనసేన ఆపార్టీ పక్షాన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెల్పుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్,మనిత రెడ్డి,గట్టు రవి,కుమ్మరి చంద్రశేఖర్, శ్రీనివాస్,రవీందర్, చాద రాము,వినోద్ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను నాయకులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి ప్రతిజ్ఞ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని పలువురు నాయకులు కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వరకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది దేశ ప్రజల ఆశయాలకు ప్రతీక అని, ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న ప్రజా పాలనను చూసి ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11న మున్నూరుకాపు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జనవరి 11న ఆదివారం ఉదయం 12 గంటలకు నగరంలోని ప్రగతినగర మున్నూరుకాపు కళ్యాణ మండపంలో నూతనంగా గెలిచిన మున్నూరుకాపు కులానికి చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు ఘనసన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో మున్నూరుకాపు కులానికి చెందిన వారు అత్యధిక సంఖ్యలో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు. జిల్లాలో మున్నూరుకాపుల ఐక్యతే లక్ష్యంగా వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు. సమావేశంలో రమేష్, బాలవర్థి, సాయిలు, చిన్నరాజేశ్వర్, రాఘవేందర్, బలరాం, శరత్, లింగం, నాగన్న, గంగాధర్ పాల్గొన్నారు.

# పేరు మార్పుపై నిరసన

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, పుట్నూర్, జయ్యారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా పేదల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలకుర్తి, పుట్నూర్, జయ్యారంలలతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు నిర్వహించారు. పుట్నూర్ సర్పంచి తోట ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు అశోక్ గౌడ్, నూకల గట్టయ్య, సాధవేణి చంద్రమౌళి, చిప్ప రవి, చిలగాని రాజేశం, మాదాసు రమేష్, బూడిద మురళి, దుర్గం మురళి, కొమ్ము శ్రావణ్‌కుమార్ యాదవ్, మల్లేష్, సాగర్‌లు పాల్గొన్నారు.

# బాధితుల పక్షాన నిలబడటమే మాధవరావు జీవన శైలి

### నల్సార్ యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**సమాజంలో ప్రజలు ఎక్కడ అణచివేతకు గురవుతారో ఆ బాధితుల పక్షాన నిలబడి పోరాడటమే గొర్రెపాటి మాధవరావు దినచర్యగా, జీవన శైలి మారిపోయిందని నల్సార్ యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్టలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని స్మారకోపన్యాసం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్. జీవన్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో 1972 73 కాలం నుండి పౌరహక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు ప్రభుత్వ సంస్థలు చట్టాల ఉల్లంఘనపై పోరాటాలు చేయడం వల్ల కొన్ని హక్కులు రక్షించబడ్డాయని, వేలాది మంది బాధితులకు న్యాయం జరిగిందన్నారు. అందులో ప్రధానమైనది మరణ శిక్షలు నిలిచి పోవడం, కన్నాభిరామ్, బాలగోపాల్‌లా మాధవరావు చరిత్రలో నిలిచిపోయారని అంతటి అసాధారణ వ్యక్తిత్వం ఉన్న గొర్రెపాటి మాధవరావు అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల్లో చాలా మార్పులు వస్తున్నాయని న్యాయవాదులు యువత చట్టాలను నిరంతరం అధ్యయనం చేయటం, తెలుసుకోవటం చేయాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో పొందుపర్చిన 85 పదాలు చాలా విలువైనవని, అవి చదవాలి వాటిని అమలు చేయించడానికి యువత చైతన్యవంతులు కావాలన్నారు. భారత రాజ్యాంగాన్ని సహజ సిద్ధంగా అమలుచేస్తే, చట్టాలను సక్రమంగా అమలు చేస్తే ఏ లాకప్ డెత్ జరగదని అన్నారు. మాధవరావు లాంటి గొప్పమనిషి న్యాయవాద వృత్తిని ఉపాధి వృత్తిలా భావించక సమాజంలో ఉన్నటువంటి వ్యత్యాసాలు, అసమానతలు పోవాలని, హక్కుల న్యాయవాదిగా ఉంటూ ప్రజలు, అటు కోర్టులో ఇటు బయట సమాజంలో ఎనలేని పాత్ర పోషించారని అన్నారు. అలాంటి వ్యక్తి గొప్పతనాన్ని, స్ఫూర్తిని నేటితరం గుర్తు చేసుకుంటూనే, గళం ఎత్తంది ఏ మార్పు సమాజంలో సాధ్యం కాదు. కావున నేటి యువత గళమెత్తాలని అన్నారు. ప్రస్తుత బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కేవలం కొద్ది మంది కార్పొరేట్ వ్యక్తుల కోసమే అవి పని చేస్తున్నాయని విమర్శించారు. వారికి అనుకూలంగానే చట్టాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను బిచ్చగాళ్లగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే మాధవన్నకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. రాజేందర్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆకుల పాపయ్య, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ళ సాయిరెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం గంగులు, గొంట్యాల రమేష్, హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత, కోశాధికారి ఆకుల సత్యనారాయణ, రామాగౌడ్, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వామపక్ష పార్టీల నాయకులు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విబి-జిరామ్ జి పథకం ప్రజలకు మేలు చేసేదే ...

### బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేంధర్



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో విబిజి.రామ్ జీ పథకంతో ఉపాధి కూలీలకు పనీ దినాలు పెంచినందుకు కేంద్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మిఠాయిలు పంచడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ పేరుతో రాజకీయాలు చేస్తూ దేశాన్ని కుంభకోణంలో ముంచి ప్రజలను మోసం చేసిందన్నారు.అసలైన గాంధీ పేరుతో రాజకీయాలు తప్ప నిజమైన మహాత్మ గాంధీని రాజకీయాల పేరుతో పక్కన పెట్టి ప్రజలను మోసం చేసి ఒకే కుటుంబానికి చెందిన వారు గాంధీగా చలమణి అవుతున్నారని,కొత్తగా తెచ్చిన దాంట్లో దేశం పేరు తప్పా మిగతా రాజకీయ నాయకుల పేర్లు లేవని,కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రను నమ్మవద్దని పేదలకు ఉపయోగకరమైన మెరుగైన పని రోజులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.వికసిత భారత్ జీ రామ్ జీ యోజన గ్రామీణ ఉపాధి వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని,గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలను పెంచే ఈ పథకంపై విపక్షాలు విషం చిమ్మడం దురదృష్టకరం.రాజకీయ కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న అపోహాలఅను నమ్మవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,పిట్టల భూమన్న,చిలుకూరి తిరుమల గిరి,ఇనుముల స్వామి,చిలుకూరి తిరుమల్,దాడిశెట్టి కృష్ణ,శాతం పోతా రాజ్,ఆడిదెల మహేష్,పంజాల శివ,బలగం శేఖర్,పడాల మల్లేశం,బలగం చిన్నయ్య,బుర్ర శంకర్,ఐనవేణి నరేందర్,బి.నాగరాజు,నరేష్, రణీత్,రాజు,తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవచేయండి

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలో ధర్మోర గ్రామానికి చెందిన అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు డిసెంబర్ 31 వేడుకలు యువత అనవసరంగా ఖర్చు చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేసి దేశంలో మార్పు తేవాలని యువత మత్తు పదార్థాలకు లోనవకుండా ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుకలు నిరాశ్రయులకు అనాధలకు అనాధ వృద్ధుల ఆశ్రమాలకు ఒక పూట ఆహారం అందించి జరుపుకోవాలని ఆదేవిధంగా గవర్నమెంట్ స్కూల్స్ పిల్లలకి బుక్ స్టేషనరీ అందించాలని తెలుపుతు యువత భాగస్వామ్యం కావాలని తెలుపుతూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బట్టు రామస్వామి,కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మీ బాయి భీమ్రావు,ఉప సర్పంచ్ లింగంపల్లి రమా సురేష్,వార్డ్ మెంబర్ ఆరే రజిత పోటశెట్టిలు ఆదివారం కుటుంబ సభ్యులకు ఆరువేల ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల దయనీయ పరిస్థితిని ఆలోచించి ఈ ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని,మరి కొంతమంది దాతలు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. గ్రామ పెద్దలు,గస్కంటి వినోద్,రాము లు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ ,ఉప సర్పంచ్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**కాంగ్రెస్ పార్టీలో చేరిన పాత ఎల్లాపూర్ సర్పంచ్,ఉప సర్పంచ్.ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన ఏలేటి ప్రశాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ పెద్దిరాజు,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ జిల్లా డిసిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన సర్పంచ్,ఉపసర్పంచ్‌ను డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కమిటీ ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతని,పాత ఎలాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని,గ్రామ అభివృద్ధి కోసం తను ఎప్పుడు ఏంకావాలన్నా చేస్తానని పార్టీలో చేరిన సర్పంచ్,ఉపసర్పంచ్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖానపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికని దయానంద్,గోసంపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజకుమార్,మాజీ కౌన్సిలర్ కిషోర్ నాయక్,విరేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి క్యాలండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ సేవా సంఘ క్యాలెండర్ ని పద్మశాలీ సంఘం అధ్యక్షుడు చిలగాని సారయ్య ఆధ్వర్యంలో ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలిలు ఎనగందుల రమేష్,దుర్సెట్టి కుమారస్వామి, పరికిపండ్ల రమేష్, బూర సుగుణ, పర్శ సదయ్య,గుట్ల రవీందర్, కళ్యాణపు రాయమల్లు,తాటిపాముల సదయ్య,ఎనగందుల రమేష్,మచ్చ చంద్రశేఖర్,గడ్డం విద్య సాగర్,తాటిపాముల గణేష్,సేపు రాజేందర్,పెండం గణేష్,పరికిపండ్ల కోటేశం,తాటిపాముల గణేష్,దుర్సెట్టి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటేలో రాణించాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ పట్టణ జెకె ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన రాష్ట్ర,జిల్లా స్థాయి కరాటే పోటీలలో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు వివిధ కలర్ బెల్టులు ఇవ్వడం జరిగిందని,జెకెఎ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేజందర్,సింగ్ భాటియా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకే కాక,శరీర దృఢత్వానికి,సమాజంలో జరిగే చెడు సంఘటనలకు ఎదురు నిలవడానికి తోడ్పడుతుందని,అలాంటి ఈ కరాటే ను అందరు నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కరేటే అధ్యక్షుడు కొండాజి శ్రీకాంత్,కరట మాస్టర్లు అమ్ముల భూషణ్,ఆరిఫ్ఖాన్,ఎం.మనోహర్,లిహార్,పి.నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లాలపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం కూతురు గత సంవత్సరం క్రితం మృతి చెందిన బొల్లి సంధ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిపించగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం,ముత్తారం మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం కుమార స్వామి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య,మాట్లా రవి,గడ్డం శంకర్,గడ్డం గట్టయ్య,అనవేని భీమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చార్ సహీ జాదే దిన్



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల సిక్కు యువతీ యువకులు వారి మత గురువైన చారు సహి జాదాదిన్, 350 వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో సిక్కు కులస్తులు వారి మత గురువు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకుడు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పెగుడా తిరుమల కుమార్ గెలిస్తే మొక్కులు చెల్లించుకుంటానని కేషనపల్లి కాంగ్రెస్ యువజన గ్రామ కమిటీ అధ్యక్షుడు కలవేన మారుతి మొక్కుకున్నాడు. అయితే సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా తిరుమల కుమార్ గెలుపొందడంతో తన మొక్కుకున్న మొక్కులను నాయకులతో కలిసి ఆదివారం పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైన పేగుడ తిరుమల కుమార్ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తారని దేవుడిని ప్రార్థించినట్లు కలవేన మారుతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,సర్పంచ్ పేగూడ తిరుమల కుమార్ నాయకత్వంలో కేషనపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య,గ్రామ శాఖ అ ధ్యక్షులు శ్రీనివాస్, తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు,స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు,పార్టీ కా ర్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు సన్మానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్‌లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారు అంబేడ్కర్ షెలోషిప్ నేషనల్ అవార్డు ప్రధానం చేశారు. ఆదివారం గోదావరిఖనిలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి శ్రీహరిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ, నేటి సమాజంలో పెరిగిన కుల వివక్షపై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరికి ఈ పురస్కారం లభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్‌పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్‌వి.రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచి నర్సింగ్, మహిళా ఉద్యమకారిని పరుశ స్వాతి, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నాయకులు మాడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీహరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండి.అత్తరోద్దీన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్ శ్రీనివాస్‌రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు సర్పంచ్ భిక్ష

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ఓడేడ్ గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వారి నివాసంలో అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా సర్పంచ్ దంపతులు వడ్డించారు.

## విద్యుత్ సమస్య నివారణకే స్విచ్ కంట్రోల్ ఏర్పాటు

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ సమస్య నివారణ కోసమే గ్రామంలో స్విచ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్ అన్నారు.ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్ సమస్యలు లేకుండా, సురక్షితంగా, సమర్థవంతంగా వాడటానికి స్మార్ట్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా వోల్టేజ్ రెగ్యులేటర్లు వాడటం, పాత స్విచ్‌లను మార్చడం, వృథా చేయకుండా ఉండటం, లూజ్ కనెక్షన్‌లను సరిచేయడం వంటివి చేస్తున్నారు.గ్రామంలో స్విచ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలోని విధి దీపాలు ప్రజలకు ఎలాంటి విద్యుత్తు అసౌకర్యం కలగకుండా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యుత్ అధికారులతో పాటు కాంట్రాక్టర్లను అభినందించారు.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:**మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద కాంగ్రెస్ జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆవిష్కరించగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తుందని తి రి గి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాల ని డిమాండ్ చేస్తూ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినూత్నంగా ఆటోలో వెళ్లి గాంధీ నగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవి, నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**బాల్కొండలో:**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కాంగ్సెర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షులు సంజీవ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ మైదానంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పేరును మార్చి గాంధీ పేరును రూపుమాపాలని చూస్తున్న కుట్రకు వ్యతిరేకంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై మహాత్మగాంధీ విగ్రహం ఎదుట నిరసన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచ్ సట్ల ప్రవీన్, ఇమ్రాన్‌ఖాన్, వివేక్, యూసుఫ్, విద్యాసాగర్, వాహబ్, నవీన్‌కుమార్, గంగాధర్, గంగామల్లు తదితరులుపాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి లో:**కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు బోదిరె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర, దాని సాధించిన విజయాలు, పార్టీ దేశానికి చేసిన వాటిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, నాగేంద్రబాబు, లక్ష్మణ్, అశోక్, జెమ్స్, అవినాష్, కల్పన, సాయమ్మ, షాదుల్లా, సమీబాయి, శ్రీను, జుబేర్, విక్రమ్, నదీమ్, అజార్, అఖిమ్, నారాయణ, అజ్మత్, ప్రవీన్, గంగాధర్, కిషన్, మహేష్, కిరణ్, ఖలీమ్, బొర్రన్న, రాంరెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య కంటి శిబిరం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు సుందరయ్య నగర్ లో బిజెపి పట్టణ కార్యదర్శి సూరం వినయ్ ఆధ్వర్యంలో శ్రీ వర్ష కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. వార్డు ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి దగ్గర చూపు, దూరపు చూపు పరీక్షలు కంటి సంబంధిత సమస్యలపై వైద్య సలహాలు ఇచ్చారన్నారు. సెల్ ఫోన్లు, టీవీల అధిక వినియోగం వల్ల కంటి సమస్యలు పెరుగుతాయని ఇలాంటివి తగ్గించాలని సూచించారు.

# హై స్కూల్ ఘటనపై విద్యాశాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మౌనం



**ప్రజా పక్షం / వేములవాడ టౌన్ :** వేములవాడ పట్టణంలోని హంసిని హై స్కూల్లో ఇటీవల చోటు చేసుకున్న అమానుష ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారుల, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మౌనం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఆదివారం నిర్వహించిన ప్రైవేట్ తరగతులకు హాజరు కాలేదన్న కారణంతో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఇద్దరు పదవ తరగతి విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో ఒకరికి చెయ్యి విరిగినట్టు, మరొకరికి చేతి వేలు విరిగినట్టు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పలు పత్రికల్లో వార్తలు ప్రచురితం అయినప్పటికీ, ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు గాని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ గాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రత, హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు స్పందించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను రక్షించడంలో జిల్లా విద్యాధికారులు నిమగ్నమయ్యారా..? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పిల్లలపై జరిగిన ఈ అమానుష దాడి పై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనపై వివరణ కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ అధికారులు కాల్స్ లిఫ్ట్ చేయకపోవడంగమనార్హం. అధికారుల స్పందన లేకపోవడం వల్ల బాధిత కుటుంబాల్లో ఆందోళన పెరుగుతుండగా, న్యాయం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కోతులతో ఇబ్బంది.. పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:**మోర్తాడ్ మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువ అవ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్‌లో ఉదయం నుంచి రాత్రి వరకు కోతులు ప్రయాణికులను భయపెడుతున్నాయి. అలాగే ఉదయం పూట జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలపై అటు, ఇటు వచ్చి పోవు ప్రయాణికులపై ఎగబడుతున్నాయని స్థానిక ప్రజలు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ ముందు గల రెండు బ్రిడ్జిలపై నుంచి ఉదయం పూట ప్రజలు వెళ్లడానికి భయపడుతున్నారు. కాగా నిత్యం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై ఎంతోమంది వస్తూ వెళ్తున్నారు. అక్కడ కూడా కోతుల బెడద ఎక్కువైందని అక్కడికి వెళ్లడానికి ప్రజలు భయంతో వెళ్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి, మండల పరిషత్ కార్యాలయానికి, విద్యశాఖ, వ్యవసాయ శాఖ, ఐకేపీ కార్యాలయాలకు వెళ్లాలంటే ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ కోతుల బెడదను ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ కోతుల వల్ల ప్రజలు గజగజ వణుకుతూ ఆయా కార్యాలయాలకు తమ తమ పనులు చేసుకోవడానికి వెళ్తున్నారు కానీ అధికారులు మాత్రం కోతుల చర్యలను చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతులను పట్టి అటవీ ప్రాంతంలో విడిచి పెట్టాలని స్తానిక ప్రజలు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**ప్రజాపక్షం/దిలావర్పూర్:**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో మాడేగాం గ్రామంలో గత ఏడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక శీతాకాల శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జాదవ్ మారుతి,ఉప సర్పంచ్ మారుతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ మారుతి మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో నిర్వహించిన సామాజికఆర్థిక సర్వేలు,అంటువ్యాధుల నివారణ,డ్రగ్స్ రహిత సమాజం,పరిశుభ్రతపై ప్రజలకు కల్పించిన అవగాహన అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని సూచించారు.ఉప సర్పంచ్ మారుతి మాట్లాడుతూ,విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక సేవా భావనను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణ శిబిరం విజయవంతానికి సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీ,గ్రామ ప్రజలకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్‌లో ఘనంగా 'వీర్ బాల్ దివస్'



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ పట్టణంలోని గురుద్వారా ఆధ్వర్యంలో ఆదివారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామ్ నాథ్ ప్రసంగిస్తూ,దేశంలో మొగలాయిల దండయాత్రల సమయంలో ముఖ్యంగా ఔరంగజేబు హిందువుల మీద విచక్షణ రహితంగా అత్యాచారాలు చేస్తూ గుళ్ళు గోపురాలను కూలుస్తున్న తరుణంలో,హిందూ ధర్మ రక్షణకై సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ వీరోచితంగా పోరాడారని కొనియాడారు.గురు గోవింద్ సింగ్ ను మతం మార్చలేకపోయిన ఔరంగజేబు,ఆయన చిన్న కుమారులైన జోరవర్ సింగ్,ఫతే సింగ్‌లను బంధించి మతం మారాలని ఒత్తిడి చేసినా వారు లొంగలేదని,తమ తండ్రి బాటలోనే ధర్మరక్షణకు పాటుపడుతామని చెప్పడంతో వారిద్దరినీ సజీవంగా గోడ నిర్మించి హతమార్చారని గుర్తు చేశారు.వారి త్యాగాలకు నివాళిగా ప్రధాని మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివస్ నిర్వహిస్తోందని,సిక్కుల కోసం కర్తార్పూర్ సాహెబ్ కారిడార్ నిర్మించడంతో పాటు పంజాబ్ లోని పవిత్ర స్థలాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.గురుద్వారాల వంట సామాగ్రిపై జీఎస్టీని తగ్గించి సిక్కులకు అండగా నిలిచామని,హిందూ సిక్కులందరూ కలిసి ధర్మ రక్షణ కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షుడు గురుదీప్ సింగ్ భాటియా,పరంజిత్ సింగ్,బీజేపీ నాయకులు అయ్యన్న గారి భూమయ్య,ఆడెపు సుధాకర్,తోట సత్యనారాయణ,రచ్చ మల్లేష్,కార్తీక్,శ్రావన్,సిక్కు సోదరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ చందాలో ఘనంగా కాంగ్రెస్ 140వ ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/లక్ష్మణ్‌చందా:**దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు ఘనమైన చరిత్ర ఉందని టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ అన్నారు.ఆదివారం రోజున లక్ష్మణచందా మండలంలోని చింతల్ చందా గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వోడ్నాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగినన కాంగ్రెస్ 140వ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్య పోరాటం నుండి బ్యాంకులను జాతీయం చేయడం,భూ సంస్కరణలు,20 సూత్రాల పథకం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టి.పి.సి.సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని,రాబోయే 2029 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 100 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చింతల్ చందా గ్రామ సర్పంచ్ ఓడ్నాల వెంకట్,ఉపసర్పంచ్ మోహన్,కొప్పెళ్లి లక్ష్మణ్,తాండ్ర రాజేశ్వర్,పీచార రాజన్న,వడ్ల ప్రభాకర్,బట్టు అశోక్,మల్లమ్మ రాజేందర్,సలీం తదితరులు పాల్గొన్నారు.



**మోర్తాడ్ లో:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించడం జరిగింది. అలాగే గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తామని చెప్పడం సరికాదని, మీరు కొత్త పథకాలు ప్రవేశ పెట్టి, పేరు పెట్టుకోండి గాని ఉన్న పథకాల పేరు మారిస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని నాయకులు అన్నారు. కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్, గాండ్లపేట గ్రామ అధ్యక్షుడు సాయిరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడి పెద్ద గంగారాం, చిన్న గంగారాం, సుధన్, చిట్టి, నరేష్, కొమిరె శ్రీధర్, పెండెం శ్రీనివాస్, న్యావనంది బాబు, మోహన్, ముస్కు రమేష్, రాజ కళ్యాణ్, జే. నాగ భూషణం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం ఎన్నిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:**మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం మండల సర్పంచుల ఫోరంను ఎన్నుకున్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గడ్డం అనిల్ కుమార్ (దొన్కల్), ఉపాధ్యక్షులుగా పల్లిరి రాధా రవి (పాలెం), ప్రధాన కార్యదర్శిగా కన్నాల మానస లక్ష్మణ్ (ధర్మోరా), కోశాధికారిగా ధని సుభాష్, చంద్ర(గాండ్లపేట్), కార్యవర్గ సభ్యులుగా వనజ నర్సాగౌడ్, ముత్యాల భాజమ్మ రాములు, పెగడ విజయ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మండల అధ్యక్షుడి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన విష్ణుభక్తుల గోపి తల్లి సుమతి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి వెంట కమాన్ పూర్ ఏఎంసి డైరెక్టర్ జాగరి సమ్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు,గ్రామ యువజన అధ్యక్షులు దొమ్మటి రాజేందర్,వార్డు సభ్యులు,యువజన నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్‌లో మలబార్ వజ్రాభరణాల ప్రదర్శన ప్రారంభం




**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రపంచంలో అతి పెద్ద జ్యావెలరీ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూంలో మైన్ డైమండ్స్ షోని ప్రారంభించింది. ఈ షో కు ముఖ్య అతిధులుగా డాక్టర్ హారిక, డాక్టర్ ప్రత్యూష, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ఆదివారం ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూంలో 28 డిసెంబర్ నుండి 2 జనవరి, 2026 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని నిర్వహకులు తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని, తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చని తెలిపారు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## మంచినీటి పైపులైన్‌కి మరమ్మతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామ శివారులోని మానేరు వాగు ఒడ్డున ఉన్న రక్షిత మంచినీటి సరఫరా చేసే పైపులైను పగిలిపోవడంతో సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ తమ సిబ్బందితో చెడిపోయిన పైప్‌లైన్‌కి మరమ్మత్తులు చేయించారు. సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీరు నిరంతరం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇటీవలే ఆ పైప్ లైన్ రెండు మూడు చోట్లలో పైపులు పగిలిపోవడం జరిగిందని ఈ విషయం తన దృష్టికి రాగానే వెంటనే మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. వారి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, కారోబార్ అక్కపాక ప్రభాకర్ తో పాటు వార్డు సభ్యులు ఉన్నారు.

## 6వ రోజుకు జర్నలిస్టుల దీక్ష



**ప్రజాపక్షం/నిర్మల్ :** తమ ఆత్మగౌరవ ప్రతీక అయిన ఇళ్ల స్థలాల కోసం నిర్మల్ జిల్లా జర్నలిస్టులు చేపట్టిన నిరసన పోరాటం నేటితో 6వ రోజుకు చేరుకుంది.గజగజ వణికించే చలిని సైతం లెక్కచేయకుండా,నడిరోడ్డుపై జర్నలిస్టులు చేస్తున్న ఈ మహా దీక్షను చూసి జిల్లా ప్రజానీకం చలిస్తున్నా, కటిక గుండెలున్న ప్రజాప్రతినిధులు, ఏసీ గదులకే పరిమితమైన అధికారుల్లో మాత్రం కనీస స్పందన లేదు .ఈ ఆరు రోజుల నిరసన సాక్షిగా ..పాలకుల కపటత్వం, వ్యవస్థలోని అవినీతి కంపు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. దొంగ మద్దతు..దోపిడీ భాగస్వామ్యం..! దీక్షా శిబిరం వద్ద జర్నలిస్టులు ప్రజాప్రతినిధులపై నిప్పులు చెరిగారు.''మాకు ఓట్లు వేయించుకోవడానికి వచ్చేప్పుడు జర్నలిస్టులు దేవుళ్లు..తీరా గెలిచాక స్థలం అడిగితే కోర్టు కేసులు సాకులా..? అంటూ ధ్వజమెత్తారు.జిల్లా కేంద్రంలో ఎటు చూసినా భూబకాసు రులు ప్రభుత్వ భూములను నమిలి మింగుతుంటే, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రాత్రికి రాత్రే అనుమతులు ఇస్తున్న అధికారులు..జర్నలిస్టుల ఫైలుపై సంతకం పెట్టడానికి ఎందుకు వణికిపోతున్నారని ప్రశ్నించారు.ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం కాదు,ప్రజాప్రతినిధులు, భూదందాగోరుల మధ్య జరుగుతున్న చీకటి ఒప్పందాల ఫలితమేనని వారు మండిపడ్డారు.అక్రమ సామ్రాజ్యాల పునాదులు కదులుతాయి..!ఆరో రోజు దీక్షల సందర్భంగా జర్నలిస్టులు ప్ర భుత్వాన్ని హెచ్చరిస్తూ..తమ సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.జిల్లా యంత్రాంగం, నాయకులు కలిసి ఆడుతున్న ఈ డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని,కలం గళమెత్తితే అక్రమ సామ్రాజ్యాల గుట్టు రట్టవుతుందని స్పష్టం చేశారు.'' మా నీడను మేం సాధించుకునే వరకు,మా గూడు మాకు దక్కే వరకు ఈ పోరాటం ఆగదు'' అని వారు భీష్మించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,స్థానిక నాయకులు స్పందించి తక్షణమే ఇళ్ల స్థలాల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేయాలని,లేనిపక్షంలో ఈ నిరసన జ్వాలలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపిస్తాయని హెచ్చరించారు.

## గ్రామంలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

### ఎమ్మెల్యేను కలిసిన సాయి కిషోర్ గౌడ్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ను వైకే ఫౌండేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి,ఐతరాజు పల్లి యువ నాయకులు మడ్డి సాయికిషోర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ ఐతరాజుపల్లి గ్రామం లోని పలు సమస్యలు గురించి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు కు వివరిస్తూ గ్రామ ప్రధాన సమసైన దుబ్బపల్లి నుండి ఐతరాజుపల్లి వరకు స్కూల్ నుండి బీరప్ప గుడి వరకు, ఎల్లమ్మ గుడి నుండి పెద్దమ్మ గుడి వరకు కరెంట్ పోలు లు మంజూరు చేసి వీధి దీపాలు పెట్టించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ పై వెలుగు నింపాలని కోరారు. అంతేకాకుండా బీరప్ప గుడి వద్ద ఉన్న కరెంట్ ట్రాన్స్ఫర్మార్ ఉన్న చోటు నుండి తొలగించి మరొక చోట ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్య లు తీసుకోవాలని కోరినట్టు సాయి కిషోర్ గౌడ్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సానుకూలంగా స్పందించి మొన్న జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సాయి కిషోర్ గౌడ్ కు 2వ స్థానం రావడం పట్ల అభినందించి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## గ్రామాభివృద్ధికి నూతన సర్పంచులు తోడ్పడాలి

### నూతన సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఎమ్మెల్యే దాసరి తెలిపారు. ఆదివారం రోజున తన నివాసంలో సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి సర్పంచ్ శోభ రవీందర్ రెడ్డి, ఐతరాజుపల్లి సర్పంచ్ భూమేష్ లు నూతనంగా ఎన్నికై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయపతంలో నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్,కేశవ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా ప్రజాసేవలోనే కొనసాగుతాం

### దాసరి కవిత-చంద్రమౌళి



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులుగా పని చేస్తూ గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ప్రజాసేవ చేస్తూ ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నానని ఓడేడు గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన దాసరి కవితచంద్రమౌళి గౌడ్ గ్రామస్తుల తీర్పును స్వాగతిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ గ్రామంలో సమస్యలు ఉంటే గత కొన్ని సంవత్సరాల నుండి తన సొంత డబ్బులతో ప్రజా సేవ చేస్తూ వస్తున్నానని అన్నారు.ఇటివలే జరిగిన సాధారణ పంచాయతీ ఎన్నికల్లో ఓడేడ్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి 97 ఓట్ల తేడాతో ఓడినప్పటికీ బాధపడడం లేదని. ఓడించిన ప్రజలే మరోసారి గెలిపించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొని నాకు ఓటు వేసిన ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. ఎన్నికలు ముగిశాయని ఇకపై ప్రజల సమస్యల పరిష్కారం ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. గెలిచినవారు బాధ్యతాయుతంగా ఉండాలని ఓడిన వారు ధైర్యంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీభీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజా పక్షం / వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యవేక్షకులు రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. పోలీసు మానవత్వం..!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని మున్సిపల్ టిజంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వర్‌రావు స్పందించి క్షతగాత్రులను వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రోడ్డు ప్ర మాదానికి కారణమైన కారును, డ్రైవర్‌ను ఒకటో పట్టణ పోలీసులకు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్రణ విధి నిర్వహణతోపాటు బాధితులకు తక్షణ సాయం అందించిన సిఐని పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబాలకు కుమారస్వామి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన విష్ణుభక్తుల గోపి తల్లి సుమతి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారివెంట కమాన్ పూర్ ఏఎంసి డైరెక్టర్ జాగరి సమ్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు,గ్రామ యువజన అధ్యక్షులు దొమ్మటి రాజేందర్, వార్డుసభ్యులు,యువజన నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.

## శ్రీభీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న వేములవాడ ఎఎస్పి



**ప్రజా పక్షం / వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని వేములవాడ ఏఎస్పి కే.రుత్విక్ సాయి (ఐపీఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో రమాదేవి వారికి శేష వస్త్రం అలంకరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివ సాయి ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# హంసిని హై స్కూల్ ఘటనపై విద్యాశాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మౌనం



**ప్రజాపక్షం / వేములవాడ టౌన్ :** వేములవాడ పట్టణంలోని హంసిని హై స్కూల్లో ఇటీవల చోటు చేసుకున్న అమానుష ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారుల, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మౌనం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఆదివారం నిర్వహించిన ప్రైవేట్ తరగతులకు హాజరు కాలేదన్న కారణంతో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఇద్దరు పదవ తరగతి విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో ఒకరికి చెయ్యి విరిగినట్టు, మరొకరికి చేతి వేలు విరిగినట్టు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పలు పత్రికల్లో వార్తలు ప్రచురితం అయినప్పటికీ, ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు గాని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ గాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రత, హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను రక్షించడంలో జిల్లా విద్యాధికారులు నిమగ్నమయ్యారా..? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పిల్లలపై జరిగిన ఈ అమానుష దాడి పై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనపై వివరణ కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ అధికారులు కాల్స్ లిఫ్ట్ చేయకపోవడంగమనార్హం. అధికారుల స్పందన లేకపోవడం వల్ల బాధిత కుటుంబాల్లో ఆందోళన పెరుగుతుండగా, న్యాయం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత వైద్య కంటి శిబిరం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు సుందరయ్య నగర్ లో బిజెపి పట్టణ కార్యదర్శి సూరం వినయ్ ఆధ్వర్యంలో శ్రీ వర్ష కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. వార్డు ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి దగ్గర చూపు, దూరపు చూపు పరీక్షలు కంటి సంబంధిత సమస్యలపై వైద్య సలహాలు ఇచ్చారన్నారు. సెల్ ఫోన్లు, టీవీల అధిక వినియోగం వల్ల కంటి సమస్యలు పెరుగుతాయని ఇలాంటివి తగ్గించాలని సూచించారు.

## ఖనిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మహాత్మాగాంధీ పేరును ఉపాధి పథకం నుంచి తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నలుపు రంగు బ్యాడ్జీలతో పార్టీ శ్రేణులు ప్రదర్శన చేపట్టారు. ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. జాతిపిత గాంధీ పేరును ప్రజల మనసులో ఉండకుండా చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించిందని, ఇలాంటి దుర్మార్గమైన చర్యను దేశ ప్రజలు వ్యతిరేకించాలని నాయకులు కోరారు. వెంటనే ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, గట్ల రమేష్, ఉదయ్‌రాజ్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసన



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, పుట్నూర్, జయ్యారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా పేదల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి, పుట్నూర్, జయ్యారంలతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్నూర్ సర్పంచి తోట ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు అశోక్‌గౌడ్, నూకల గట్టయ్య, సాధవేణి చంద్రమౌళి, చిప్ప రవి, చిలగాని రాజేశం, మాదాసు రమేష్, బూడిద మురళి, దుర్గం మురళి, కొమ్ము శ్రావణ్‌కుమార్ యాదవ్, మల్లేష్, సాగర్‌లు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా కొండగట్టు పుణ్యక్షేత్రం లో భక్తుల సౌకర్యార్థం టిటిడి ద్వారా వసతి గృహ నిర్మాణానికి చొరవ చూపిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆదివారం సాయంత్రం జనసేన నాయకులు క్షీరాభిషేకం జరిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఒడ్డెటి కరుణాకర్,సంగనబట్ల వినయ్ లు మాట్లాడుతూ..తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రాభివృద్ధికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.35 కోట్ల 19 లక్షల టిటిడి నిధులతో 96 వసతి గదులు నిర్మాణానికి పూనుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం జనసేన ఆపార్టీ పక్షాన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెల్పుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్,మనిత రెడ్డి,గట్టు రవి,కుమ్మరి చంద్రశేఖర్, శ్రీనివాస్,రవీందర్, చాడ రాము,వినోద్ పాల్గొన్నారు.



## కళ్ళకు నల్ల బ్యాడ్జి కట్టుకొని నిరసన



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ఏఐసిసి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని నిరసిస్తూ బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మహాత్ముని చిత్రపటాలతో నిరసన తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం అంటే దేశ ఐకమత్యాన్ని దెబ్బతీయడం కోసం, బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించడం, మహాత్మా గాంధీ ని అవమానించడం సరియైనది కాదంటూ మళ్ళీ మహాత్ముడు పేరు పెట్టేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించచరు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ నాయకులు, నూతన సర్పంచులు, డైరెక్టర్లు మండల కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడికీ తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు పైడిపల్లి రాజయ్యగౌడ్ ఆదివారం ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారి కిందపడ్డాడు. రాజయ్యగౌడ్ నడుముకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని అబ్కారీశాఖ అధికారులను గ్రామ ఉప సర్పంచి కరివేద స్రవంతి కోరారు.

## జిల్లాస్థాయి గణిత ప్రతిభా పాటల పోటీలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** జాతీయ గణిత దినోత్సవం, గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గణితఫోరం కరీంనగర్ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లోని బ్లూబెల్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లావ్యాప్తంగా 110 మంది విధ్యార్థులు పాల్గొన్నారని, విజేతలుగా నిలిచిన విధ్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలంగాణ గణిత ఫోరం జిల్లా విభాగం తెలిపింది. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రాజు, హరికృష్ణలు మాట్లాడుతూ విధ్యార్థుల విద్యావికాసానికి, మేధస్సు అభివృద్ధికి గణితం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన క్వాలిటీ కో ఆర్డినేటర్ కర్ర అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే గణిత ప్రాథమిక భావనలపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో ఏ పోటీ పరీక్షనైనా సులభంగా ఎదుర్కోగలరని అన్నారు. గణితఫోరం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమానికి కరీంనగర్ అర్బన్ మండల విద్యాధికారి పి.కృష్ణగోపాల్, టిఎంఎఫ్ కరీంనగర్ వ్యవస్థాపకుడు జంగ మనోహర్ రెడ్డి, అధ్యక్షుడు చక్రధర్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ బిక్షపతి, ఇతర బాధ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రముఖ సైకాలజిస్ట్ రామస్వామి విధ్యార్థులు తల్లిదండ్రులకు పదో తరగతి ఫలితాలపై మానసిక సన్నద్ధతకు అవసరమైన సూచనలు అందించారు. విజేతలకు కరీంనగర్ అర్బన్ మండల విద్యాధికారి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఘనంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారము ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, వర్షకొండ సర్పంచ్ పోన్ కంటి చిన్న వెంకట్, వేములకుర్తి సర్పంచ్ తరి రామానుజన్, అమ్మక్కపేట్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, డబ్బా ఉపసర్పంచ్ మహేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, గడ్డం శంకర్ రెడ్డి, వేణు గోపాల్ యాదవ్, కనక జగన్, పిట్టల వంశీ, రమేష్, పుప్పాల నాగేష్, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన వేముల తిరుపతి ఇటీవలే అనారోగ్యంతో మరణించినాడు. ఈ సందర్భంగా 2002 2003 బ్యాచ్ కు చెందిన స్నేహితులు,స్నేహితురాళ్లు కలసి ఆదివారం మరణించిన తిరుపతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితులు అందరూ జమ చేసిన 40 వేల రూపాయల నగదును తిరుపతి కుటుంబ సభ్యులకు అందజేసి స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇస్తూ భరోసా కల్పించారు.తిరుపతికి ఇద్దరు కూతురులు, కొడుకు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** దేశంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చి దేశానికి స్వాతంత్ర్యం కోసం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారాన్ని నిజం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని శాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మహాత్మాగాంధీ పేరును ఉపాధి పథకం నుంచి తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నలుపు రంగు బ్యాడ్జీలతో పార్టీ శ్రేణులు ప్రదర్శన చేపట్టారు. ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. జాతిపిత గాంధీ పేరును ప్రజల మనసులో ఉండకుండా చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించిందని, ఇలాంటి దుర్మార్గమైన చర్యను దేశ ప్రజలు వ్యతిరేకించాలని నాయకులు కోరారు. వెంటనే ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, గట్ల రమేష్, ఉదయ్‌రాజ్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.



**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్, కేషనపల్లి,ఖమ్మంపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐటి శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆదేశాల మేరకు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సందర్భంగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.


**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్ దాస్‌నగర్‌లో మాజీ ఉప సర్పంచి బదావత్ జ్యోతి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి డి.సి.సి. ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య పార్టీ జెండా ఎగురవేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పేదల పార్టీగా పేరొందిన కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసు



కెళ్లాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో బామ్లానాయక్‌తండా సర్పంచి అఖిల అంజినాయక్, ఉప సర్పంచి ఇస్లావత్ రాజేశ్వరి సారయ్య నాయక్, నాయకులు భూతగడ్డల రమేష్, ఇస్లావత్ తిరుపతి, ఇస్లావత్ శక్లల్, బదావత్ దేవా, ఇస్లావత్ రాజేష్, భూక్య తిరుపతి, భూక్య రాజేష్ నాయక్, బడుగు మహేందర్, గంగవ్వ, మహమూద్, ఆరీఫ్, సూర సంతోష్, కె.సురేష్‌లు పాల్గొన్నారు.



**ఇల్లందకుంట:** కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పెద్ది కుమార్, సీనియర్ నాయకుడు కనుమల్ల సంపత్‌లు మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో మైలురాయి అన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పాత్ర అత్యంత కీలకమన్నారు. స్వాతంత్ర పోరాటం నుంచి ఇప్పటివరకు దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయన్నారు. కార్యక్రమంలో కళ్లెం సత్యనారాయణరెడ్డి, సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముష్కె కుమార్, ఉపసర్పంచ్ ఆరెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ద శివకుమార్, ధర్మకర్తలు కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు మీస రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండాల్‌రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, ఎండి అజ్గర్, మారెపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు, సరిగొమ్ముల సదానందం, పెరుమాండ్ల రవికుమార్, మారపల్లి సుజన్‌బాబు, ఆరె రమేష్‌రెడ్డి, మంకు ఐలయ్య, భోగం పృధ్వీరాజ్, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, జలందర్ రెడ్డి, కంచర్ల రవి, బెల్లం ఐలయ్య, నల్లగొండ నరేష్, జక్కు కుమారస్వామి, మాచర్ల శ్రీనివాస్, పరకాల మురళి, బీనవేణి మైపాల్ యాదవ్, గొట్టె రాజశేఖర్, భోగం చిరంజీవి, డిష్ రాజు, భోగం సాయిరాం, నేరెళ్ల సచిన్‌తో పాటు తదితరులున్నారు.



**చొప్పదండి:** జాతీయ ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని టిపిసిసి పిలుపుమేరకు చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చందు మాట్లాడుతూ మహాత్మాగాంధీ పేరుతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్ని ఆ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. బిజెపి చేస్తున్న కుట్రలు దేశ ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మండల నాయకులు నూతన సర్పంచులు, ఉపసర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.



**ఇల్లందకుంట:** ఉపాధిహామీ పథకంలో గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి, డిసిసి ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలతో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధిహామీ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చేసిందన్నారు. కోవిడ్ సమయంలో ఈ పథకం లేకపోతే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయేవారని అన్నారు. ఈ పథకాన్ని రద్దు చేయడం పేదల కడుపుకొట్టడమే కాకుండా వారి వెన్నులో కత్తి దింపడమే అవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం గ్రామీణ రైతు కూలీలకు, పేదలను మధ్యతరగతి ప్రజలకు కరువు పనిగా పిలుచుకునే వంద రోజుల పని పథకాన్ని బొంద పెట్టే విధంగా చట్టాన్ని మార్చడం ఈ దేశానికి మంచిది కాదన్నారు. కార్యక్రమంలో వంగ రామకృష్ణ, భోగం సాయిరాం, వార్డు సభ్యులు రెడ్డి సారంగం, ఉపాధ్యక్షులు పుట్ట రాజు, ఎండి రఫీ, భోగం చిరంజీవి, సాంబమూర్తి, మురహరి రాజు, చిన్న మహిపాల్, సోషల్ మీడియా గొట్టె శేఖర్, యూత్ నాయకులు భోగం శ్యాం, రాజు, శ్రీను, మర్రి సాయిరెడ్డి తదితరులున్నారు.




**రామగిరి :** కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన నాయకులు దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పని చట్టం వల్ల గ్రామీణ పేదలకు పని, ఆదాయం లభించిందని చెప్పారు. పేదల కోసం నిలబడ్డ పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పోరాటం లో ముందు ఉంటుంది అయితే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఉపాధి హామీ పని చట్టం పేదలకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు. ఉపాధి అవకాశాలు తగ్గించే ఇలాంటి నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి, ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,యూత్ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి, ఒర్రె సదయ్య,మాజీ ఎంపిటీసీ కొలిపాక లక్ష్మి సత్తయ్య, వార్డు సభ్యులు బండ సంపత్, గోనె రాము, బీసీ సెల్ అధ్యక్షులు వీరబోయిన రాజమౌళి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, బూడిద రాజేందర్, అసం రాజు, మెట్టు ప్రభాకర్, రొడ్డ సంపత్, సురం లక్ష్మణ్, సందీప్, తడబోయిన కుమార్,మారుతి ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామంలో ఎన్నికైన స్వతంత్ర గ్రామ సర్పంచ్ కంపెల్లి సతీష్ కుమార్ గ్రామ వార్డు సభ్యులు ముత్యం జ్యోశీల, దుగ్యల భూం రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు సేవ చేయాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీరుకుల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**ప్రజాపక్షం/ముత్తారం:** గ్రామ సర్పంచ్ రాపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యపూర్ గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఆయుర్వేద భారత్ నిర్మాణంలో భాగంగా, సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం ద్వారా రోగ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ శిబిరంలో భాగంగా 100 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో వైద్యులు రుచిత,శ్రీనివాస్, కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కలవైన సమ్మక్క చేరాలు,రాజేందర్,స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలని డిస్నీల్యాండ్ హై స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. శనివారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామ పరిధిలోని డిస్నీల్యాండ్ హై స్కూల్ 25వ వార్షికోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిస్నీల్యాండ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు విద్యతో పాటు విలువలు అవసరమని పేర్కొంటూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

# గ్రామీణ ఉపాధి హామీపై కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ విషయంలో కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ నేతృత్వంలో, ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలో ఆగష్టు 25 తేదీ, 2005లో గ్రామాలలో నివసించే ప్రజలు ఉపాధి దొరకక వలసలు వెళ్లిపోతుంటే గ్రామాలలో వలసలను నివారించడానికి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంఎన్ఆర్ఈజీఏ) చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతంలో నివసిస్తూ ఉపాది కొరకు ఎదురు చూసే వయోజనులకు జాబ్‌కార్డు అందించి సంవత్సరంలో గ్రామ పరిధిలో 100 రోజులు పనిదినాలు కల్పించి కనీస వేతనం అందించడమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యమన్నారు. ఈ పథకాన్ని నీరు గార్చేలా తెచ్చిన నల్లచట్టాన్ని కేంద్రం ఉపసంహరించేవరకు కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయంలో తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఇబ్రహీం పాషా, రవి, యువరాజ్, నరసింహులు, మోతీలాల్, సోమనాథం, వార్డు సభ్యులు రాములు, కృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

## తుపాకులగూడెంలో ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో ఉచిత దంత వైద్య శిభిరాన్ని దంత వైద్యులు డాక్టర్ సుస్మిత మాడిశెట్టి ఎండిఎస్, ఎస్ఆర్(ఉస్మానియా) డాక్టర్ తోట నాగరాజ్ ఎండిఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిభిరంలో 200 మంది ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుపాకులగూడెం సర్పంచ్ స్వప్న ప్రేమ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నియామక పత్రాల అందజేత

**ప్రజాపక్షం/ములుగు:** జిల్లాలోని టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా తుది దశ మూల్యాంకనంలో ఎంపికైన 12 మంది విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ తన ఛాంబర్‌లో టెలిపెర్మార్మెన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ చేసిన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లాలోని టాస్క్ ములుగు రీజినల్ సెంటర్‌లో టెలిపెర్మార్మెన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిసెంబర్ 1, 2025న ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి దశ స్క్రీనింగ్ అనంతరం 22 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికై, వారికి సంస్థ ద్వారా ఒక వారం రోజు శిక్షణ అందించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ములుగు రీజినల్ సెంటర్ మురళీ కృష్ణ, ఎంపికైన 12 మంది విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి పేరు తొలగించడం అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/కాటారం:**జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్ముని పేరు తొలగించడం అప్రజాస్వామికమని కాంగ్రేస్ నాయకులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు,పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ కాంగ్రేస్ పార్టీ జెండా ఆవిశ్కరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత,లౌకికత,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్‌పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం అనైతికం పాధిహామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అనైతికమని కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆరోపించారు.ఉపాధిహామీ పథకం నుంచి మహాత్ముని పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జాతీయరహదారిపై కొంతసేపు బైఠాయించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని అన్నారు.అప్పటి యూపిఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తెచ్చిందని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్నినిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాణీ బాయి,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,గడ్డం స్వామి,నయ్యూమొద్దీన్,నాయకులు విలాస్‌రావు,కోట సమ్మయ్య, తడకల జగదీశ్,రాఘవేంద్ర,రవి చందర్,బుర్రి శివ రాజ్,చక్రధర్,శాహినుల్లా ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



**ఎడపల్లి:**మండలంలోని ఎడపల్లి గ్రామంలో సర్పంచ్ మోతె నీలా రాణి సాంబయ్య, ఉపసర్పంచ్ రాజముద్దుల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిశ్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భూ సంస్కరణల ద్వారా రైతులకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు.పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వారాజ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

**కన్నాయిగూడెం:** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలో తోడుగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ హోదాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** రాష్ట్రంలో గౌరవమైన పదవిలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వెలమ కులసంఘాన్ని విమర్శించడం సరైంది కాదని భూపాలపల్లి జిల్లా పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి వెలమ జాతిని కించపర్చే విధంగా మాట్లాడాన్ని ఈ సందర్భంగా ఖండించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సీఎం ఈ విధంగా కులాలను విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నామన్నారు. ఏదైన రాజకీయ కక్షలు ఉంటే మాజీ సీఎం కేసీఆర్ పైన వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటే తమ కులసంఘానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వెలమ సంక్షేమ సంఘానికి 20 గుంటల వరకు ప్రభుత్వ భూమిని కేటాయించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని, రూ.1 కోటి నిధులు మంజూరుచేయాలని కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వెలమ కులానికి చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. సమావేశంలో నాయకులు కరుణాకర్ రావు, గోవర్ధన్ రావు, బాబురావు, కొల్గూరి సంజీవరావు, నవీన్ రావు, ఏం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్, సర్పంచ్‌లు శ్రీనివాస్, రమ్య, ప్రశాంత్, లక్ష్మి చంద్రయ్య, సుధాకర్, మల్లారెడ్డి, స్వరూప, శ్రీనిఇవాస్, కుమారస్వామి, బాలాజీ నాయక్, కుమారస్వామి, నాయకులు సోమేశ్వర్, శ్రీనివాస్, బాలరాజు, మహేందర్, అశోక్, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వలసలు తగ్గాయని, గ్రామాల మౌళిక వసతులు పెరిగాయని కావున ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, నాయకులు సోమయ్య, కుమార్, దేవేందర్, సోమిరెడ్డి, వెంకన్న, మణెమ్మ, భాస్కర్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, కిషన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జాకారం ఉప సర్పంచ్‌కి సన్మానం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ములుగు జిల్లా జాకారం గ్రామానికి చెందిన స్వేరోస్ నాయకుడు బోట్ల కార్తీక్ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులు గా గెలిచి జాకారం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా నియామకం అయ్యాడు. ఆదివారం ఏటూరునాగారం వచ్చిన సందర్భంగా తెలంగాణ స్వేరోస్ నాయకులు బోట్ల కార్తీక్ ఉప సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వావిలాల రవితేజ, కిషోర్ కుమార్, ఏండి పాషా, రాజ్ కుమార్, మహేందర్, సతీష్, లక్ష్మీనారాయణ, ఉమేష్, నర్సింగారావు, ప్రదీప్, స్వేరోస్ పాల్గొన్నారు.

## సమాజ సేవలో లయన్స్‌క్లబ్ ముందంజ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ఎపుడూ ముందు వరుసలో ఉంటాయని లయన్స్‌ప్రతినిధులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో లయన్ ఘనపూర్ శాఖ ఆద్వర్యంలో జపర్గడ్‌లో నూతన లయన్స్‌క్లబ్‌ను ఏర్పాటుచేశారు. లయన్స్‌క్లబ్ ఘనపూర్ వారిచే లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి ఎస్‌వీడీజీ, ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఆమంచ మధుసూధన్, కో ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఎం కరుణాకర్‌రెడ్డి గైడింగ్ లయన్‌గా లయన్స్‌క్లబ్ జాఫర్‌గడ్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ హరి కిషన్‌రెడ్డి, ఎఫ్‌వీడీజీ నరహరి, సుధాకర్ రెడ్డి, పీడీజీ కన్న పరుశరాములు, అధ్యక్షుడు వేణు, కార్యదర్శి నరేష్, కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.